# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 24 జూన్, 2026 | పేజీలు : 08


## 'విబి –జి రామ్ జి' రద్దు చేయాలి




వివరాలు మెయిన్‌లో...



## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**ప్రజాపక్షం/రాయపర్తి :** గ్రామ దేవతలను పూజించుకోవడం అందరి బాధ్యత అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని సూర్యతండ గ్రామంలో దుర్గమ్మ, నూతన బొడ్రాయి, ఆంజనేయ స్వామీ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పే ఇటువంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామ దేవతలు ప్రజలను అరి కష్టాల నుండి కాపాడే రక్షక దేవతలుగా పూజించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, సర్పంచ్ మునావత్ బాన్సా నాయక్, ఏసీ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వనజరాణి పాల్గొన్నారు.



## రైతులకు విత్తనాల ఎంపికపై అవగాహన కల్పించాలి

### అనుకూలమైన పంటలను ఎంచుకోవాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి/రేగొండ :** వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు విత్తనాల ఎంపికలో అవగాహన కల్పించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ కాలంలో రానున్న వర్ష పాత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులకు అధిక లాభాలు అందించే సన్న వడ్ల రకాలపై వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ ఏడాది వర్షపాతం అనుకూలంగా ఉన్నప్పటికీ, తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై కూడా రైతులకు సూచనలు ఇవ్వాలని వ్యవసాయ, హార్టికల్చర్ శాఖ అధికారులకు సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మండల వ్యవసాయ అధికారి, స్థానిక సర్పంచ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్, సంపత్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగింపు దశలో ధాన్యం కొనుగోళ్లు

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**ప్రజాపక్షం/మెదక్ :** జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ముగింపు దశలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 95,313 మంది రైతుల నుండి 4,21, 083,240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 90,221 మంది రైతులకు వారి బ్యాంకు ఖాతాలో 928,85 కోట్ల రూపాయలు చెల్లింపు చేశామన్నారు. ఇప్పటివరకు 531 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పూర్తిగా ధాన్యం కొనుగోలు చేశామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్లు, నీటి కాలువ పనులను పరిశీలించిన చైర్ పర్సన్



4

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



2

## మైనర్లకు వాహనం ఇచ్చి చిక్కుల్లో పడొద్దు

### వరంగల్ సిపి సన్‌ప్రీత్ సింగ్




2

## 2కె రన్ విజయవంతం చేయాలి

### నేడు జిల్లాలో 2కె రన్
### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ 2026లో భాగంగా ఓటరు అవగాహన పెంపొందించేందుకు స్వీప్ కార్యక్రమాల కింద 2కే రన్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేడు ఉదయం 07:30 గంటలకు జిల్లా కేంద్రం లోని ఇల్లందు క్లబ్ హౌస్, మంజూర్ నగర్ నుండి ఐడిఓసి కార్యాలయం వరకు ఈ 2కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లలో ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించడం, ఓటు హక్కు వినియోగంపై చైతన్యం కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల జిల్లా అధికారులకు బాధ్యతలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విధులను నిర్వర్తించి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన సూచించారు. జిల్లాలోని యువత, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.

## మైనర్లకు వాహనం ఇచ్చి చిక్కుల్లో పడొద్దు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వాహనదారులు మైనర్లకు వాహనం అందజేసి వారి కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాలకు వాహన యజమాని చట్టపరమైన చిక్కుల్లో పడోద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రతి పోలీసు అధికారి నిరంతరం కృషి చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం, కార్యక్రమాలను నిర్వహిస్తున్న కొంత మంది వాహనదారుల బాధ్యతరాహిత్య కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతునే వున్నాయి. ప్రధానం ఈ రోడ్డు ప్రమాదాలు అధికంగా మైనర్ వాహనదారుల కారణంగా అధికంగా జరుగుతున్నాయి. గత రెండు రోజుల క్రితం పర్వతగిరి పోలీస్ స్టేషన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వృద్ధులతో పాటు, ఒక మైనర్ బాలుడు మరణించగా, మరో మైనర్ బాలుడు తీవ్ర గాయలతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఈ రోడ్డు ప్రమాదానికి ప్రధాన కారణంగా మైనర్ బాలుడు అతి వేగంగా వాహనం నడుపుతూ ఇద్దరు వృద్ధులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని అతి వేగంగా ఢీ కొట్టడం కారణంగానే సంఘటన స్థలంలోనే మైనర్ బాలుడితో పాటు ఏ పాపం ఎగురుగని ఇద్దరు వృద్ధులు మరణించారు. ఈ సంఘటన చాలా బాధకరమైన విషయం. ఈ సంఘటనపై ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన విషయమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలకు కట్టుబడి వుండాలని, మైనర్ తల్లిదండ్రులు బాధ్యులుగా చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో వారిని జైలుకు తరలించడం కూడా జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులను హెచ్చరించారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించి, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని సిద్దిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ తెలిపారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి రైతు వేదికలో జరిగిన విత్తన మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే పని చేస్తుందని, రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలను పాటిస్తూ పంటల సాగులో ఆధునిక పద్ధతులను పాటించాలని సూచించారు. నేటి నుండి ఈ నెల 30వ తేదీ వరకు విత్తన మేళాలు జరుగుతాయని, మేళాలలో రైతులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి సందేహాలు కల్గినా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని, ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. అనంతరం రైతులకు విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్‌లు లక్ష్మి నారాయణ, అజ్మత్, జనార్దన్‌రెడ్డి, నాయకులు మధు, రైతులు పాల్గొన్నారు.

## గాలి, వాన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9, 10వ వార్డుల్లో నిన్నటి గాలి వాన కారణంగా దెబ్బతిన్న ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో గాలివానకు దెబ్బతిన్న ఇళ్లను, పూరిగుడిసెలను చెట్లు విరిగి పడిన ప్రాంతాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడిన ఎమ్మెల్యే జరిగిన నష్టంపై వివరాలు తెలుసుకొని, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను వెంటనే సమగ్ర నివేదిక తయారు చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎవరు ఆ ధైర్య పడరాదని ప్రభుత్వం నుండి అన్ని విధాల ఆదుకొని అండగా ఉంటామన్నారు. బాధితులకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గాలి వానకి ఇంటి పైకప్పులు పూర్తిగా దెబ్బతిన్న అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు పథకం కింద రూ.2 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు పక్షాన ప్రజా ప్రభుత్వం ప్రభుత్వం ఎల్లవేళలా ఆదుకుంటుందని బాధితుల కి ఎమ్మెల్యే మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ లక్ష్మీరాజయ్య, 9, 10వ కౌన్సిలర్లు అప్పం కిషన్, పుల్లూరి మంజుల మాధవరావు, వార్డుల కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం



**ప్రజాపక్షం/కమలాపూర్ :** మాదకద్రవ్యాల వినియోగం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కమలాపూర్ ఎస్ఐ దిలీప్ అన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కార్యక్రమంలో భాగంగా ఎంజెపి పాఠశాల విద్యార్థులచే కమలాపూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నిర్మూలిద్దాం... యువత భవిష్యత్తును కాపాడుదాం అంటూ ప్రత్యేకమైన నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ... యువత భవిష్యత్తు వారి కోసం చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుతో జ్ఞానాన్ని పొంది ఉన్నతమైన స్థానాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే భారతదేశం అన్నింటిలో నంబర్ వన్ స్థానం ఉండేలా ప్రతి వ్యక్తి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్న రకం విత్తనాలతో రైతులకు మేలు



**ప్రజాపక్షం/కమలాపూర్ :** ప్రతి రైతు సన్న రకం వరి పంటను సాగు చేయడం వల్ల రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ అన్నారు. కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామ రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రవీందర్, సర్పంచ్ బండి వనజ కళాధర్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ సంపత్ రావు, మండల వ్యవసాయ అధికారి వేణు ఆధ్వర్యంలో విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతు వేదికల ద్వారా సన్న రకం విత్తనాలను అందుబాటులో ఉంటాయని, ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విస్తీర్ణ అధికారులు, పిఏసిఎస్ సీఈవో, గూడూరు మాజీ ఉప సర్పంచ్ కుమారస్వామి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు సంపత్, సదానందం, గూడూరు రైతులు పాల్గొన్నారు.



## క్రికెట్ గ్రౌండ్ సాధనకు యువత ముందడుగు

### పసర గ్రామంలో క్రీడా మైదానం కోసం యువకుల కృషి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామంలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు కోసం గ్రామ యువత ముందుకు వచ్చింది సీనియర్ యువ క్రికెటర్ ముివ్వ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులు క్రీడా మైదానం అవసరాన్ని గుర్తుచేస్తూ గ్రౌండ్ సాధన కోసం కృషి చేస్తున్నారు. గ్రామంలో క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలపై అసక్తి కలిగిన యువత పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికి సరైన క్రీడా మైదానం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు. యువత శారీరక మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని అందుకు అనువైన స్థలంలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా మువ్వ భాను ప్రకాష్ మాట్లాడుతూ గ్రామ యువతలో క్రీడా ప్రతిభకు కొదవ లేదని సరైన ప్రోత్సాహం వసతులు కల్పిస్తే జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించే క్రీడాకారులు తయారవుతారని అన్నారు. గ్రామంలోని యువత అంతా ఐక్యంగా క్రీడా మైదానం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తే యువత క్రీడల వైపు మరింత ఆకర్షితులవడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

## జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**ప్రజాపక్షం/రేగోడు :** నార్సింగ్ మండల ఓ పత్రిక విలేకరిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని మంగళవారం రేగోడ్ తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శరణప్పకు మండల జర్నలిస్టులు వినతి పత్రిం అందజేశారు. జర్నలిస్టులపై దాడులను తీవ్రంగా ఖండించారు. ఎంతటి వారైనా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం మెదక్ జిల్లా అధ్యక్షుడిగా ఎల్లం

**ప్రజాపక్షం/రామాయంపేట :** ఉద్యమకారుల మెదక్ జిల్లా ఫోరం అధ్యక్షులుగా రామాయంపేట మాజీ ఎంపీపీ గుండా ఎల్లం నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ మంగళవారం నియామకపత్రం అందజేసినట్లు ఎల్లం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున వెలసిన వేళ ప్రత్యక్షంగా, పరోక్షంగా పనిచేసిన ఉద్యమకారులందరిని ఏకం చేసి ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూర్చేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పర్యటించి మండల కమిటీలు ఏర్పాటు చేసి ఉద్యమించిన వారి జాబితాను సిద్దం చేసి రాష్ట్ర కమిటి ద్వారా ప్రభుత్వానికి పంపించి ఉద్యమకారులకు మేలు చేకూరేలా కృషి చేస్తానన్నారు.

## భర్త, అత్త వేధింపులతో మహిళ ఆత్మహత్య

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలంలోని కల్వకుంట గ్రామానికి చెందిన బొజ్జ లత(32) తన ఇంటిలో ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. మృతురాలి తండ్రి శంకర్ గౌడ్ ఫిర్యాదు మేరకు, భర్త భాస్కర్ గౌడ్, అత్త వేధింపుల కారణంగా మనస్తాపానికి గురై ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు నిజాంపేట ఎస్ఐ బి.రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసట్టినట్లు తెలిపారు.

# యాంటీ-డ్రగ్స్‌పై అవగాహన సదస్సు




ప్రజాపక్షం/హసన్ పర్తి : అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) పురస్కరించుకుని హనుమకొండ జిల్లా హసన్ పర్తిమండల పరిధిలోని జయగిరి మహాత్మా జ్యోతిబాపూలే(ఎంజెపి) గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలని ర్మూలనపైమంగళవారం ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హసన్ పర్తి ఇన్స్పెక్టర్ ఎ.మహేందర్, సబ్ ఇన్స్పెక్టర్ దేవేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత విద్యార్థి లోకం మాదకద్రవ్యాల (డ్రగ్స్ ) బారిన పడకుండా జాగ్రత్త వహించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ, వాటికి దూరంగా ఉంటూ సే నో టు డ్రగ్స్ సే ఎస్ టు లైఫ్అనే నినాదాన్నిజీవితంలోపాటించాలని కోరారు. మాదకద్రవ్యాల సరఫరాలేదావాడకానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలియజేయాలని, ఇందుకోసం ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ తెలంగాణ టోల్ ఫ్రీ నెంబర్ 1908 పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# ఎస్‌బిఐ ఆశ స్కాలర్ షిప్‌కు పెరికేడు విద్యార్థి ఎంపిక



**రాయపర్తి/ప్రజాపక్షం:** ఎస్‌బిఐ ఆశ స్కాలర్ షిప్ కు ప్రతిభ కలిగిన విద్యార్థిని ఎంపిక అయింది. దేశ వ్యాప్తంగా 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగా కొన్ని వేల మంది విద్యార్థులలో పెరికేడు పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న పట్ల కార్తీక ఎంపిక అయింది. తద్వారా ఆ విద్యార్థినికి ఒక సంవత్సరానికి గాను 15వేలు తన బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు ఎస్ బి ఐ ఆశ స్కాలర్ షిప్ ప్రతినిధులు ఇమెయిల్ ద్వారా తెలియజేశారు. విద్యార్థిని కార్తిక కాలర్ షిప్ కు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ ఎంపిక కోసం కృషిచేసిన ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులను గ్రామస్తులు ఈ సందర్భంగా అభినందించారు

# కెటిఆర్, సంతోష్ రావుల బినామీ పోచంపల్లి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్నెం మల్లారెడ్డి



**ప్రజాపక్షం/నడికూడ :** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాటలను తీవ్రంగా ఖండిస్తూ నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్నెం మల్లారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్నెం మల్లారెడ్డి మాట్లాడుతూ..పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిపై అసభ్య పదజాలంతో, ఆధారాలు లేని ఆరోపణలు చేయడం చాలా దురదృష్టకరం మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మీరు ఈరోజు చర్చకు సిద్ధమంటున్నారు కదా.. మేమూ సిద్ధమే.. కానీ ముందుగా మీరు గత ప్రభుత్వ కాలంలో టెక్ స్టైల్ పార్క్ పేరుతో ఏం జరిగిందో ప్రజలకు చెప్పాలని పార్టీ ఫండ్ పేరుతో కోట్ల రూపాయలు ఎవరు వసూలు చేశారు? టెక్ స్టైల్ పార్క్‌లో జరిగిన అవకతవకలకు బాధ్యులు ఎవరు? ఇప్పుడు ప్రజల పేరుతో డ్రామాలు చేయడం సిగ్గుచేటు అని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మా సవాల్ ఒక్కటే... మీకు నిజంగా దమ్ముంటే, మీ ఆరోపణలకు ఆధారాలు ఉంటే, రేపే టెక్స్టైల్ పార్క్ పైలాన్ దగ్గరకు రండి. ఎవరు భూముల విషయంలో లాభపడ్డారని, ఎవరు కంపెనీల వద్ద నుంచి కమిషన్లు తీసుకున్నారు, ఎవరు టెక్స్టైల్ పార్క్‌ను దోపిడీ కేంద్రంగా మార్చారుఅన్నీ ప్రజల ముందే తేల్చుకుందామని,దమ్ముంటే రేపు టెక్స్టైల్ పార్క్ పైలాన్ దగ్గరకు రండి. ప్రజల ముందే చర్చిద్దామని, ప్రజలే తీర్పు చెబుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి బుర్ర దేవేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల చిన్ని, పలు గ్రామాల కాంగ్రెస్ సర్పంచ్లు, మండల సమన్వయ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు, అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విత్తన మేళాను ప్రారంభించిన ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్

## నాణ్యమైన విత్తనాల వలన అధిక దిగుబడులు సాధించవచ్చు : ఎడిఎ ఆదిరెడ్డి.



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంపరిధిలోనిసిద్ధాపూర్ గ్రామరైతు వేదికలో మంగళవారం వ్యవసాయ అధికారి అనురాధ ఆధ్వర్యంలో విత్తన మేళాను ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి సిద్దాపూర్,అర్వపల్లి, బైరాన్ పల్లి గ్రామ సర్పంచులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వ సిఫార్సు చేసిన సన్న రకాల వరి విత్తనాలు( బోనస్ రకాలు)ఇతర పంటలవిత్తనాలపైఏవోఅనూరాధఅవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎడీఎ విత్తన మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి, రైతులకు అందుబాటులో ఉన్న వివిధ రకాల విత్తనాలవివరాలనుతెలుసుకున్నారు. విత్తన మేళా ప్రాముఖ్యతను వివరిస్తూ, నాణ్యమైన విత్తనాల వినియోగంద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. వరి ఇతర పంటల్లో రెండవ మోతాదుగా నానో యూరియా వినియోగం వల్ల ఎరువుల వినియోగ సామర్థ్యం విత్తనాలు, సమతుల్య ఎరువుల వినియోగంతో అధిక దిగుబడులు సాధించాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్ళతిరుపతిసిద్దాపూర్, బైరాన్ పల్లి, అర్వపల్లిసర్పంచులు హెచ్ సిఎన్ తండా ఉపసర్పంచ్ ఏఈవో బిందుసొసైటీ స్టాఫ్, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపిన వలీఉల్లా ఖాద్రి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకుడు, అడ్వకేట్ వల్లాల నాగరాజు హనుమకొండలోని నక్కలగుట్టలో ఏర్పాటు చేసిన న్యాయవాది కార్యాలయాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి సందర్శించి, కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అడ్వకేట్ వల్లాల నాగరాజు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రిని ఘనంగా సన్మానించి, విద్యార్థి ఉద్యమ కాలంలో తనకు నాయకుడిగా అందించిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ ఖాద్రి మాట్లాడుతూ అడ్వకేట్ వల్లాల నాగరాజు న్యాయవాద వృత్తిలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, ప్రజలకు న్యాయం అందించే గొప్ప న్యాయవాదిగా ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# నడికూడలో విత్తన మేళా ప్రారంభం



**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళా విజయవంతంగా నిర్వహించారు.రైతులకు నాణ్యమైన వరి విత్తనాలను అందుబాటులో ఉందని ఈ విత్తన మేళాలో బీపీటీ5204, కెఎన్ఎం1638, ఆర్ఎన్ ఆర్15048, జై శ్రీరామ్ వరి వంగడాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ధృవీకరించబడిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రేపు కంఠాత్మకూర్, వరికోల్, రాయపర్తి రైతువేదికలలో విత్తన మేళా కార్యక్రమం ఉంటుందని ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి,పంటల వారీగా సిఫార్సు చేయబడిన వంగడాలు, విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్, నడికూడ గ్రామ సర్పంచ్ కుడ్ల మలహల్ రావు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# డిమాండ్ ఉన్న పంట విత్తనాలు కొనుగోలు చేయాలి

## ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** రైతన్నలు నాణ్యమైన, పంట డిమాండ్ గల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కొరివి మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన మేళాను ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర నాగేశ్వరరావు ప్రారంభించి విత్తన డీలర్లు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతుల ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమంతో నాణ్యమైన విత్తనాలు వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పంపిణీ చేయడం వలన రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా, ప్రభుత్వం సూచించిన విత్తనాలనే ఉపయోగించడంతో బోనస్ పొందడమే కాకుండా పంట అమ్ముకోవడానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉంటుందని ఆయన సూచించారు. ఇది రైతులకు ఎంతో ఉపయోగపడేటువంటి కార్యక్రమము అని, యూరియా వాడకాన్ని తక్కువ చేసి నానో యూరియా నానో డిఏపీలను ఉపయోగించడం వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉపయోగం ఉండి భూమిని సారవంతంగా ఉంచుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, ఏఈఓ రాజేశ్వరి, విత్తన డీలర్లు నల్లపు వీరన్న నూతక్కి రఘుపతి, ఉపేందర్, దామోదర్, రైతులు బుడమ వెంకన్న, తురక రమేష్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకోండి

## యువతకు సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పిలుపు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో పనిచేస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు జులై 31 వ తేదీ వరకు కొనసాగుతుందని. ఈ నేపథ్యంలో యువత, సామాజిక సేవకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో సభ్యత్వం తీసుకోవాలని సామాజికవేత్త, రెడ్ క్రాస్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సంస్థ ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, ప్రథమ చికిత్స శిక్షణ, పేదలకు వైద్య సహాయం, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి అండగా నిలుస్తోందన్నారు.రెడ్ క్రాస్ సభ్యత్వం ద్వారా సేవా కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లభించడంతో పాటు, మానవతా విలువలను పెంపొందించుకోవడానికి, సమాజంలో సేవాభావాన్ని చాటుకోవడానికి వేదికగా నిలుస్తుందని తెలిపారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి రెడ్ క్రాస్ సభ్యులుగా చేరి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.

# అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

## నడికూడ గ్రామ ముదిరాజ్ సొసైటీ చైర్మన్ శ్యామ్ రాజ్

**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ గ్రామ ముదిరాజ్ సంఘానికి చెందిన పెద్ద చెరువులో ముదిరాజ్ సంఘానికి జీవనోపాధి అయినటువంటి మా సొసైటికి సంబంధిచిన చెరువుల, కుంటలలో శిఖం భూ అక్రమార్కులు, బావులు త్రవ్వట,అక్రమంగా మొరంతో పాలకులు,భూ అక్రమార్కులు చెరువు శికాన్ని ఆక్రమించుకొని మా ముదిరాజ్ సంఘానికి జీవనోపాధికి దెబ్బతీస్తున్నారని దయామయులైన తహసిల్దార్ మా యందు దయతలచి అక్రమార్కుల మీద చర్య తీసుకోవాలని మా చెరువుల హద్దులు వేయగలరని కోరమని గత సంవత్సరం నుండి ఎన్నోసార్లు మా విన్నపము అధికారులకు విన్నవించిన ఇంతవరకు మాకు ఎటువంటి సమస్య పరిష్కారం లభించలేదు ఇందువల్ల మా జీవన ఉపాధి ఊరికి సంబంధించిన కోల్పోతున్నామని నడికూడ గ్రామ ముదిరాజ్ సంఘం చైర్మన్ తాళ్ళ శ్యామ్ రాజ్ ముదిరాజ్ తెలిపారు.

# యుద్ధోన్మాది ట్రంప్ పేరును పెట్టడం సిగ్గుచేటు

అమెరికా వాణిజ్య ఒప్పందాలతో దేశీయ వ్యవసాయం దివాళ

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్




**ప్రజాపక్షం/ వరంగల్ :** ప్రపంచ అశాంతికి ధరల పెరుగుదలకు కారణభూతమైన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేరును హైదరాబాదులోని అమెరికా కాన్సులేట్ అవెన్యూ ఆఫీస్ ప్రధాన రహదారికి నామకరణం చేస్తామని ప్రకటించడం సిగ్గుచేటని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నానక్ రాంగూడలోని అమెరికా కన్సల్టెన్సీ ఆఫీస్ రోడ్డుకు డోనాల్డ్ ట్రంప్ పేరును పెట్టడాన్ని నిరసిస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి, ట్రంపుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు పేరుకు ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తున్నామని ప్రచార ఆర్భాటం చేస్తూ ఆచరణలో పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు వంత పాడుతున్నారని, దీనికి తోడు ప్రపంచాన్ని తన కబంధ హస్తాల్లో బంధించాలని చూస్తున్న అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధానాలకు దాసోహం అయ్యారని, ప్రపంచ దేశాల మధ్య చిచ్చు పెడుతూ అశాంతిని రగిలిస్తూ పెత్తందారి పోకడలతో ప్రజల ప్రాణాలను బలికొంటున్న ట్రంప్ మరోవైపు ధరల పెరుగుదలకు ప్రధాన కారకుడు అయ్యాడని, ఇదంతా కళ్ళ ముందు కనబడుతున్న అందు వ్యతిరేకంగా నిలబడి దేశ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన మోదీ, రేవంత్ రెడ్డిలు అందుకు విరుద్ధంగా వ్యవహరించడం అన్యాయమన్నారు. దేశంలో రాష్ట్రంలో అనేకమంది త్యాగధనుల ఫలితంగా దేశానికి స్వాతంత్రం, తెలంగాణ విముక్తి జరిగిందని అలాంటి మహానుభావుల పేర్లను ఎక్కడ నామకరణం చేయకుండా దేశ ప్రజలకు హాని కలిగించే వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటూ అమెరికాతో చేసుకుంటూ ట్రంప్ పేరును హైదరాబాద్ మహానగరంలోని రోడ్డుకు పెడతామని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇలాంటి పద్ధతులను మానుకొని రాష్ట్ర, దేశ చరిత్రను కాపాడాలని డిమాండ్ చేశారు. లేకపోతే తగిన విధమైన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సింగతి సాంబయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, సుంచు జగదీశ్వర్, పార్టీ నగర కార్యదర్శి మాలోతు సాగర్, జిల్లా నగర నాయకులు ఎగ్గని మల్లికార్జున్, అప్పనపురి నర్సయ్య, గణిపాక ఓదేలు, మాలి ప్రభాకర్, నలివెల రవి, బిట్ల సమ్మయ్య, రాయినేని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధృవీకరించిన విత్తనాలతో అధిక దిగుబడులు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** అధికారులు ధ్రువీకరించిన విత్తనాలతో అధిక దిగుబడులతో పాటు సాగు వ్యయం తగ్గుతుందని వ్యవసాయ శాఖ అధికరి శ్రీపాల్ అన్నారు. మంగళవారం మండలంలోని సూరారం గ్రామ రైతు వేదికలో 2026–27 ఖరీఫ్ సీజన్ కు సంబందించి సీడ్ మేళాను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బానో హాజరయ్యారు ఇందులో భాగంగా వరి సాగుకు అనువైన 7 రకాల సన్న విత్తనాలను రైతులకు పంపిణీ చేసి అవగాహ న కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడు తూ దృవీకరించిన విత్తనాలను వినియోగగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించడంతో పాటు సాగు వ్యయాన్ని తగ్గించవ్చని అన్నారు .రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతును అవలవంభించి ఖరీఫ్ సీజన్ను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బొల్లం శ్రీజ, ఏఈఓ ధర్మేందర్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి

**ప్రజాపక్షం/మహాదేపూర్ :** తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తుందని కాంగ్రేస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు,వార్డు సభ్యుడు నయూమొద్దీన్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం విద్యా బడ్జెట్ను తగ్గిస్తుందని ఏబివిపి ఎప్పుపడైనా గమనించారా అంటూ ప్రశ్నించారు. అలా కాకుండా ఎన్ఈపిలో ప్రయివేటీకరణ చేస్తున్నా ఏబివిపి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.విద్యాలయాల్లో సరిపడా స్టాఫ్ లేకున్నా ఎప్పుడూ మాట్లాడని ఏబివిపి రాష్ట్రప్రభుత్వాన్ని ప్రశ్నించడం అన్యాయమని తెలిపారు.బంద్ చేస్తూ డ్రామాలు చేస్తున్నారని విద్యార్థి సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని తెలిపారు.యువజన కాంగ్రేస్ విద్యార్థులతో కలిసి మౌళిక వసతులకోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని తెలిపారు.

# మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహన



**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని కేజీబీవీ పాఠశాలలో తెలంగాణ ఈగిల్ ఫోర్స్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల (నిషేధిత) వినియోగాన్ని అరికట్టేందుకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు టేరకు ఎస్ఐ జి.అమూల్య ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల (నిషేధిత) బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వలన శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే నష్టాలపై వివరంగా తెలియజేశారు.అలాగే కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన నిర్వహించి మాదకద్రవ్యాలపై అవగావాన పెంచేందుకు పాంప్లెట్లు పంపిణీ చేశారు. సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు.మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు డయల్ 100,యాంటీ డ్రగ్స్ హెల్ప్లైన్ నెంబర్ 1908 కు సమాచారం అందించి బాధ్యతయుతమైన పౌరులుగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫిసర్ నాగపురి స్వప్న,ఉపాధ్యాయులు, పోలీసులు మహేందర్, నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

# మంత్రి సీతక్క సహకారంతో సిసి రోడ్లు ప్రారంభం

జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి



**ప్రజాపక్షం/మంగపేట :** మండల అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్క అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మంగళవారం అకినేపల్లి మల్లారం నుండి ఎస్టీ కాలనీ వరకు గల పంచాయతీరాజ్ రహదారి అభివృద్ధిలో భాగంగా యంఆర్ఆర్ నిదుల నుండి మంజూరైన రెండు కోట్ల రూపాయల సీ సీ రహదారి నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సాంబశివరెడ్డి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ, అకినేపల్లి మల్లారం ఎస్టీ కాలనీ గ్రామాల ప్రజలు కోరిన వెంటనే సీ సీ రహదారి నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి దణసరి అనసూయ సీతక్కకి ఎప్పుడు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. రహదారి కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన రహదారి నిర్మాణం పూర్తి చేయాలని సాంబశివరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ, కాంట్రాక్టర్ రాకేష్, గ్రామస్తులు లక్కీ రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమవుతున్న గ్రీన్ ల్యాండ్ స్థలాలు

కబ్జా నుండి కాపాడాలని మున్సిపల్ కమిషనర్ కు ఎం సిపిఐ (యు ) నేతల వినతి

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో గ్రీన్ ల్యాండ్ స్థలాలు రోజురోజుకు అన్యాక్రాంతమవుతున్నాయని, ఆ భూములను రక్షించడంలో నర్సంపేట మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్త కొండ రాజమౌళి ఆరోపించారు. గ్రీన్ల్యాండ్ స్థలాలను కాపాడాలని కోరుతూ ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటి ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని కాకతీయ కాలేజీ వెనకాల ఉన్న 30 గుంటల గ్రీన్ ల్యాండ్ స్థలం ఆక్రమణకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట పట్టణంలో అనేక చోట్ల గ్రీన్ల్యాండ్ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని, నిలువ నీడలేని పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటే దౌర్జన్యంగా నిర్బంధకాండ కొనసాగించి నిరుపేదలపై కేసులు పెట్టిన అధికారులు , బడాబాబులు కబ్జా చేస్తే ఎందుకు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గ్రీన్ ల్యాండ్ స్థలాలను ఆక్రమిస్తూ టౌన్ ఇష్టానుసారంగా నిర్మాణాలు కొనసాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంసిపిఐ(యూ) పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కమిటీ సభ్యులు కళ్లెపల్లి రాకేష్, పుట్టపాక సునీత, గడ్డం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ఎఎంసి చైర్మన్ కళ్యాణి

**ప్రజాపక్షం/తాడ్వాయి:** ములుగు జిల్లా తాడ్వాయి మండల పరిధిలోని కన్నెపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో బడి బాటలో పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా పాఠశాల లో వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే విద్యార్థులకు అవసర మైన సామాగ్రిని అందజేస్తానని బడి బాట కార్యక్రమంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని ములుగు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి నెరవేర్చారు. పాఠశాల అంగన్వాడీ కేంద్రానికి అవసరమైన కుర్చీలు బెంచీలను రేగా కళ్యాణి మంగళవారం అందజేశారు. పాఠశాల పునఃప్రారంభం సమయంలో విద్యార్థుల సౌకర్యార్థం ఫర్నిచర్ సమకూరుస్తానని ఆమె మాట ఇచ్చారు. గ్రామాల అభివృద్ధి, అని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఊరట్టం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ కాకా రంజిత్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యువత విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/జనగామ :** విద్యార్థులు మాదకద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ రతీష్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జనగామ పట్టణంలోని ఎబివి డిగ్రీ కళాశాలలో పోలీస్ సిబ్బందితో కలిసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమ నిర్వయించారు. విద్యార్ధులకు మాదకద్రవ్యాల వినియోగం వలన సమాజంపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. విద్యార్ధుల్లో చైతన్యం పెంపొందించేందుకు వ్యాసరచన, కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ భరత్, ఎబివి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 12 ఐరన్ రాక్స్, వాటర్ డిస్పెన్సర్ అందజేత

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రం పరిధలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య శాలలో మంగళవారం గ్రీన్ కో సంస్థ, జిలేష్ సోలార్ పవర్ ప్లాంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో గ్రీన్ కో ఫౌండేషన్ ద్వారా స్థానిక ప్రాథమిక వైద్యశాలకు రోగులకు ఇచ్చే మందులను నిల్వ చేయడానికి, తాగునీటి కోసం రూ.42వేల విలువైన 12 ఐరన్ రాక్స్, బ్లూస్టార్ వాటర్ డిస్పెన్సర్లను డా. హరికృష్ణ ఆధ్వర్యంలో వైద్యశాలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ కో యాజమాన్యం అరెపల్లి మురళి, బోయిని నరేష్, ఎన్ అఖిల్, సురేంద్ర, నాగు, సాయితేజ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇళ్లు, నీటి కాలువ పనులను పరిశీలించిన చైర్ పర్సన్

**ప్రజాపక్షం/జనగామ/ జనగామ టౌన్ :** జనగామ పట్టణంలోని బాణాపురం పరిసర ప్రాంతంలోని డబుల్ బెండ్ రూం ఇళ్లు, హైదరాబాద్ మెయిన్ రోడ్డు నుండి గార్లకుంట వరకు 9.10 కోట్ల రూపాయలలో నిర్మాణం చేస్తున్న నీటి కాలువ పనులను జనగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ కడకంచి బాలమణి, మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్రెడ్డిలు పరిశీలించారు. సెంటిమేరిస్ స్కూల్ వద్ద చేపడుతున్న కాలువ పనులు, నాణ్యతను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్డు ప్రజల సమస్యలు విని వాటికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా బాణాపురంలోని డబుల్బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. డబుల్ బెడ్రూం ఇళ్లపై అధికారులతో సమీక్షించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, మౌళిక వసతుల కల్పన అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్రెడ్డి, కౌన్సిలర్లు మిద్దెపాక భాస్కర్, బూడిద జ్యోతి, సువార్తతో పాటు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎరువుల ధరల పెంపు రైతులపై భారంగా మారింది

పేదల గుడిసెల తొలగింపును వెంటనే నిలిపివేయాలి

ఎంసీపీఐ(యు) డిమాండ్




**ప్రజాపక్షం/గూడూరు:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను వెంటనే తగ్గించి రాష్ట్రంలోని రైతులకు సరిపడా యూరియా ఎరువులను ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని ఎంసీపీఐ(యు) పార్టీ డిమాండ్ చేశారు. రాష్ట్ర వాప్తింగా పేదల గుడిసెల తొలగింపును నిలిపివేసి నిరు పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు గృహాలు మంజూరు చేయాలని కోరింది. గూడూరు మండల కేంద్రంలో సోమవారం ఎంసీపీఐ(యు) మహబూబాబాద్ జిల్లా కమిటి సమావేశం బంధాల వీరస్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హజ రైన పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు జిల్లా ఇన్‌ఛార్జి గోనే కుమారస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను పెంచడం వల్ల రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని విమర్శించారు.వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన యూరియాను సమృద్ధిగా సరఫరా చేయాలని ప్రస్తుతం అమలులో ఉన్న ఒక ఎకరానికి రెండు బస్తాల పరిమి తిని ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.నకిలీ విత్తనాలు కల్తీ ఎరువులు నాసిరకం పురుగుమందుల వల్ల ఇప్పటికే రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న సమయంలో ప్రభుత్వాలు వారిని ఆదుకోవాల్సింది పోయి మరిన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరో పించారు.రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేద కుటుంబాల గుడిసెలను తొలగించడం అన్యాయమని అలాంటి చర్యలను పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆయన పేర్కొన్నారు.పేదల రోడ్డున పడేయకుండా వారికి శాశ్వత గృహ వసతి కల్పించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడు రకాల సన్నధాన్యాలకే బోనస్ ప్రకటించడం సరైన విధానం కాదని రైతులు సాగు చేసే ప్రతి రకం ధాన్యానికి ప్రోత్సాహక బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రాంతాల వారీగా భూముల స్వభావం సాగు పరిస్థితులు భిన్నంగా ఉంటాయని రైతులను కొన్ని రకాల పంటలకే పరిమితం చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ జిల్లా నాయకులు బందెల వీరస్వామి కటకం బుచ్చి రామయ్య వేముల వీరేష్ ధారావత్ రమేష్ మారం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా సర్ ప్రక్రియ పూర్తి చేయాలి - తహసీల్దార్

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** పారదర్శక ఓట రు జాబితా రూపకల్పనకు ఎన్నికల సం ఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబి తా సవరణ (ఎస్ఐఆర్) నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని తహశీల్దార్ మోసిన్ అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర పాఠశాలలో బీఎల్వో, బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్వో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల నుంచి వివ రాలను సేకరించాలని తెలిపారు. నిర్ణీత సమయంలో మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆంధ్రయ్య, జీపీవో కర్ణాకర్, వివిధ గ్రా మాల సర్పంచ్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోనస్ కోసం సన్నధాన్యాలే సాగు చేయాలి

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ పొందాలం టే ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న ధాన్యాలను మాత్రమే సాగు చేయాలని జఫర్‌గఢ్ పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణా కర్ రావు రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళాను ఆయన ప్రారంభించారు. నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల విని యోగంతో అధిక అవసరమైన వ్యవసాయ సూచనలు, ఎరువుల వినియోగంపై అధికా రులు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుల్ల మోహన్ రావు, మండల వ్యవసాయాధికారి చంద్రన్ కుమార్, ఏఈ వో జఫర్‌గఢ్ కల్పన, ఏఈవో తమ్మడపల్లి నర్సింహులు, రైతులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో బాల రామాయణం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో త్వరలో జనగామకు చెందిన గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులచే బాల రామాయణం పద్య నాటకం ప్రదర్శించనున్నట్లు పాఠశాల వ్యవస్థాపకులు మోతె సురేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే శ్రీ శారద స్వరలహరి ఆధ్వర్యంలో సంగీత విభావరి, రామాంజనేయ యుద్ధం పద్య నాటకాలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## నాణ్యమైన విత్తనం..రైతు విజయానికి తొలి మెట్టు..



**ప్రజాపక్షం/నర్సింహులపేట:** నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడంతోనే రైతులు తమ పంటలో తొలి విజ యం సాధించినవారవుతారని మండల వ్యవసాయాధికారి వినయ్‌కుమార్ అన్నారు.మంగళవారం మండల కేంద్రం లోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు లకు తెలంగాణ ప్రభుత్వం సూచించిన వివిధ సన్న వరి విత్తన రకాలు వాటి ప్రత్యేక లక్షణాల,దిగుబడి సామర్థ్యం ,సాగు విధానాలపై అధికారులు సమగ్రంగా వివరించారు. అలాగే పెసర,మినుము, కంది వంటి పంటలు విత్తనాల ప్రదర్శనను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పిం చారు. రైతుల ప్రభుత్వ అనుమతి పొందిన విక్రయ కేంద్రాల నుంచే ధృవీకరించిన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.విత్తనాల కొనుగోలు సమయంలో బిల్లు తీసుకోవడంతో పాటు విత్తనాల సంచులపై ఉన్న ట్యాగ్‌లు లేబుళ్లను భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉన్నందున ప్రతి రైతు అప్రమత్తంగా వ్యవహరిం చాలని అధికారులు సూచించారు.ఈ సందర్భంగా రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి వారి సందేహా లను నివృత్తి చేశారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తారణ అధికారులు మౌనిక,కళ్యాణి,శరత్ చంద్ర,ఆగ్రోస్ నిర్వాహ కులు వేముల నర్సింహారెడ్డి,యాకయ్య,డీలర్లు మంచినీళ్ల రఘు రైతులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాలకు విస్తరిస్తున్న లాప్రోస్కోపి ఆపరేషన్లు

డాక్టర్ కూరపాటి రమేష్




**ప్రజాపక్షం, తొర్రూరు :** మారుమూల ప్రాంతాలకు లాప్రో స్కోపి ఆపరేషన్లు విస్తరిస్తున్నట్లు కూరపాటి ట్రస్టు నిర్వాహ కులు డాక్టర్ కూరపాటి రమేష్, డాక్టర్ రంజిత్ కుమార్‌లు అన్నారు. అధునాతన ఆపరేషన్లు నిర్వహించేందుకు తొర్రూరులోని నిర్మల ఆసుపత్రితో హనుమకొండ కూర పాటి అడ్వాన్స్‌డ్ లాప్రోస్కోపి సెంటర్ ఎంవోయూ కుదు ర్చుకుంది. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని నిర్మల ఆసుపత్రిలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎం ఓయూ ఒప్పంద పత్రాలను నిర్మల ఆసుపత్రి నిర్వాహ కులు డాక్టర్ రంజిత్‌కుమార్, కూరపాటి రమేశ్‌లు పరస్పర ం మార్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు వంటి గ్రామీణ ప్రాంతాలకు సైతం అధునాతన లాప్రోస్కోపి పద్ధతిలో సేవలు అందుబాటులోకి తెచ్చేం దుకు కూరపాటి లాప్రోస్కోపి సెంటర్ నిర్మల ఆసుపత్రి ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సాంప్రదాయ ఆపరేష న్లకు భిన్నంగా లాప్రోస్కోపి విధానంలో చిన్నపాటి రంధ్రాల సహాయంతో జల్లెడ వంటి మిషన్‌ను అమర్చి సులువుగా హెర్నియా వంటి సమస్యలను పరిష్కరించుకోవచ్చని అన్నారు. లాప్రోస్కోపి పద్ధతిలో పెద్ద ఆపరేషన్ల మాది రిగా వారాల తరబడి ఆసుపత్రిలో ఉండాల్సిన అవసరం లేదన్నారు. చాలా వరకు ఆపరేషన్లు చేసిన 24 నుండి 48 గంటల్లోపు రోగిని డిశ్చార్జ్ చేయవచ్చన్నారు. ప్రస్తుతం పిత్తా శయం తొలగింపు, అపెండిసైటిస్, హెర్నియా, గర్భాశయ సమస్యలు(గడ్డలు, ఫైబ్రాయిడ్స్), బెరియాట్రిక్(బరువు తగ్గించే) సర్జరీలకు ఈ లాప్రోస్కోపి విధానాన్ని ప్రామాణి కంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. నిర్మల ఆసుపత్రి కేం ద్రంగా లాప్రోస్కోపి ఆపరేషన్లు నిర్వహించేందుకు ఎం ఓయు దోహదపడుతుందన్నారు. ఈ సమావేశంలో నిర్మల హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బి.శృతి పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల ఐక్యతే లక్ష్యం



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** గ్రామ పంచాయితీల బలో పేతం, ఉప సర్పంచ్‌ల హక్కుల సాధన కోసం తరిగొప్పుల మండల ఉప సర్పంచ్‌లు ఐక్యంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్య క్షుడు పందుగ హరీష్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉప సర్పంచ్ల ఫోరం నూతన కమిటిని స్థానికమండల అధ్య క్షునిగా చిలివేరు మహేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అదేవిధంగా సంఘం జిల్లా కార్యదర్శి కిషన్ గౌడ్‌ను ఎంపిక చేశారు. ఫోరం ఉపాధ్యక్షులుగా రాజు, మహేష్, ప్రధాన కార్యదర్శిగా సురేష్, కార్యదర్శిగా రవి, కోశాధికారిగా సంపత్, సలహాదారునిగా పాపిరెడ్డి ఎన్నిక య్యారు. కార్యవర్గ సభ్యులుగా రవి, కరుణాకర్, మాన్సింగ్, భవానిలను ఎంపిక చేశారు. అనంతరం మహేం దర్ మాట్లాడుతూ మండలంలోని ఉప సర్పంచ్‌లని ఒకే వేదికపైకి తీసుకొచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్లు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

## గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజబాబు మృతికి ఎమ్మెల్యే ఘన నివాళి

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండలంలోని భూపతిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గేల్లే రాజబాబు ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందడం పట్ల మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం భూపతిపేట గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే మురళి నాయక్ రాజబాబు పార్థివ దేహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజబాబు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ బలోపేతా నికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజ బాబు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలి యజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వారి కుటుంబానికి అన్ని విధా లుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కోల్పోకుండా ముందుకు సాగా లని సూచించారు. ఈకార్యక్రమంలో

## గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహక రిస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. మంగళవారం మండలంలోని షాపెల్లి గ్రా మంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగింది. అనం తరం ఆయన మాట్లాడుతూ గ్రామం నుండి చెరువులోకి వెళ్లే కాలు వ పూర్తిగా చెట్లతో మూసుకుని పోవడం వల్ల వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నందున అట్టి కాలువను తీయిం చడం జరిగిందని, అదేవిధంగా గ్రామంలో గతంలో వేసిన మోరీలు పూర్తిగా మూసుకుపోవడంతో వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నందున ఆ మోరీలను తీయించి మరమ్మత్తులు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మమత రాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తేనే ప్రజల్లో విశ్వాసం - సిపిఐ(ఎం)

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** ప్రభుత్వం పేద, మధ్య తరగతి పిల్లలకు చదువు అందించడానికి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తేనే ప్రజలలో విశ్వాసం పెరుగుతుందని, అందుకే ప్రభుత్వ పాఠశా లల్లో మౌళిక వసతులు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం రాష్ట్ర కమిటీలో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల, హిమ్మత్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి పాఠశాల సిబ్బంది, హెచ్ ఎంలతో, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని వారిని చర్చించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేయడంతోపాటు పాఠశాలలకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం నిధులు కెటాయించి పర్యవేక్షణ పెంచాలన్నారు. హిమ్మత్ నగర్ జిల్లా పరి షత్ పాఠశాలలో అటెండర్, జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉన్నాయని, వెంటనే వాటిని భర్తీ చేయాలన్నారు. ప్రజలకు అందు బాటులో పాఠశాలలు ఉంటేనే విశ్వాసం నమ్మకం పెరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నక్క యాకయ్య, సమ్మయ్య, కొమురయ్య, రవి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్ర టరీ కుంజా సూర్య సూచనల మేరకు మంగపేట మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల నరేష్ ని జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఏకగ్రీవంగా ప్రక టించిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ ఈ సంద ర్భంగా ఇస్సార్ ఖాన్ మాట్లాడుతూ, ములుగు జిల్లాలో అతి త్వరలో పూర్తి స్థాయి జిల్లా, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కమిటీ ను అధిష్టాన నిర్ణయం మేరకు పూర్తి చేస్తాం అని తెలియ జేస్తూ కష్టపడే ప్రతి ఒక్కరికి పదవులు లభిస్తాయి అని తెలియ జేస్తూ, రానున్న గెలుపే లక్ష్యంగా కృషి చెయ్యాలి. అదే విధంగా యువజన కాంగ్రెస్ బలోపేతానికి నడుం బిగించాలని ఇస్సార్ ఖాన్ కార్యకర్తలను కోరారు.

## చేనేత సహకార సంఘం చైర్మన్‌ను సన్మానించిన సర్పంచ్

పావని నరేందర్ గౌడ్

**ప్రజాపక్షం/పాపన్నపేట:** చేనేత సహకార సంఘంకు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కొడుపాక విఠల్, ఉపాధ్యక్షులు పల్లె సంగ మేశ్వర్,పాలక వర్గం డైరెక్టర్లను మంగళవారం రోజు పాపన్నపేట్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ గౌడ్ శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల పద్మశాలి అధ్యక్షులు వఠ్ఫుందేశి శ్రీనివాస్, సుంకరి శివయ్య, టప్పు రాములు, క్యాసగల ప్రవీణ్ గౌడ్, ఇబ్రాహీం తదితరులు పాల్గొన్నారు.

## విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రభుత్వం విత్తనమేళలో అందజేస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి లావణ్య అన్నారు. మంగళవారం శివ్వంపేట రైతు వేదికలో విత్తనమేళను ప్రారంభించారు. ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు శివ్వంపేట రైతువేదికలో, దొంతి రైతువేదికలో సన్నవడ్ల విత్తనాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, నానో యూరియా, నానో డీఏపీలు అందుబాటులో ఉంటాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఏఇఒలు ఉన్నారు.

## మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మల్లిక నియామకం



రాష్ట్ర నాయకులను కలిసిన పట్లోళ్ల మల్లిక అశోక్

**ప్రజాపక్షం/మెదక్ :** బీజెపి మెదక్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా నియమితులైన పట్లోళ మల్లిక అశోక్ మంగళవారం రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి వీకోటి ప్రవీణ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మహిళా మోర్చా నాయకులు కృషి చేయాలని, జిల్లా వ్యాప్తంగా మహిళా మోర్చా కమిటీల సమావేశాలను విస్తృతంగా నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌ఛార్జి వీకోటి ప్రవీణ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి సామాజిక మాధ్యమాలను సమర్థవంతంగా వినియోగిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని ఆయన సూచించినట్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా పదవిని అప్పజెప్పినందుకు పార్టీ సీనియర్ నాయకులందరికీ మల్లిక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# జర్నలిస్టుపై దాడి చేసిన వ్యక్తుల వెంటనే అరెస్టు చేయాలి

టియుడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా జాయింట్ సెక్రెటరీ వెంకటేష్ గౌడ్

వెల్దుర్తి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత



**ప్రజాపక్షం/వెల్దుర్తి:** నార్సింగ్ జర్నలిస్ట్ రాఘవేంద్ర పై దాడి చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా జాయింట్ సెక్రటరీ శాకారం వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం వెల్దుర్తి తహసీల్దార్ విజయలక్ష్మి కి జర్నలిస్టుపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చినందుకు పాత్రికేయుడిపై దాడి జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తున్న పాత్రికేయులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాత్రికేయులు ప్రసాద్ గౌడ్, పరమేశ్వర్, వెంకటేష్ గౌడ్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొడిపల్లి:** మెదక్ జిల్లా నార్సింగి మండలంలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులకు గ్రామ పంచాయతీ నోటీసులు జారీ చేసిన విషయంపై వార్త ప్రచురించిన మన తెలంగాణ నార్సింగి విలేకరి రాఘవేంద్రపై సోమవారం జరిగిన దాడిని కొడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళ వారం కొడిపల్లి మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణకు కొడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ నిజాలను నిర్భయంగా వెల్లడించే జర్నలిస్టులపై దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. పత్రికా స్వేచ్ఛను హరిస్తూ మీడియా ప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేయాలనే ఉద్దేశంతో ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం, పోలీసు శాఖ పూర్తి స్థాయిలో హామీ ఇవ్వాలని, దాడికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, వార్తలు రాసినందుకు జర్నలిస్టులపై దాడులు చేయడం సహించరాని విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడిపల్లి జర్నలిస్టులు మల్లేష్, రాయగిరి సత్యగౌడ్, రవిగౌడ్, అన్వర్ కుమార్, శరత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మన తెలంగాణ దినపత్రిక విలే



కరి రాఘవేందర్‌పై సోమవారం జరిగిన దాడిని పాపన్నపేట మండల ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండిస్తూ, వారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం తహసీల్దార్ సతీష్ కుమార్ కు టియూడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో పాపన్నపేట మండల జర్నలిస్టు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా ప్రతినిధులపై దాడులు ఆందోళనకరమని, జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని సభ్యులు పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వార్తల సేకరణలో నిమగ్నమై ఉన్న విలేకరులపై దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, బాధ్యులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులు నిర్భయంగా విధులు నిర్వహించేలా ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే జాతీయ కార్యవర్గ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుమన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోహన్ రాజు, ప్రధాన కార్యదర్శి భాస్కర్, మాజీ ప్రధాన కార్యదర్శి నర్సింలు, జర్నలిస్టులు, శివ శరణ్ సింగ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యాంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఏడుపాయల చెక్ డాం లో గుర్తు తెలియని వృద్ధురాలు మృతదేహం లభ్యమైనట్లు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం చెక్ డ్యాం లో ఓ వృద్ధురాలి మృతదేహం గమనించిన స్థానికులు పాపన్నపేట పోలీసులకు సమాచారం అందజేయడం తో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి మృతురాలి ఆచూకీ కోసంపరిశీలించగా ఎలాంటి ఆచూకీ లభ్యం కాలేదని, మృతురాలి దేహం పై బ్లూ కలర్ నైటీ తోపాటు, చెవులకు రేడిమెట్ కమ్మలు, ముక్కు పుడక ఉందని, మృతురాలి ఫోటో ఆధారంగా మృతురాలిని గుర్తించిన వారు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ చరవాణి 87126 57920, రూరల్ సీఐ కృష్ణమూర్తి 8712657883 చరవాణి లకు సంప్రదించాలని వారు కోరారు.

# రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

రైతు వేదికల్లో విత్తనాల మేళ ప్రారంభం

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట్ :** మండలంలోని రైతు వేదికల్లో మంగళవారం విత్తనాల మేళను నిర్వహించారు. రైతులకు ఆర్ఎన్ఆర్15048, బిపిటి 5204, కెఎన్ఎం1638, కెఎన్ఎం 7715, హెచ్ఎంటి సోనా, డబ్ల్యూజిఎల్44 (జై శ్రీరామ్) వంటి నాణ్యమైన సన్నరకాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల తహసీల్దార్ నారాయణ, వ్యవసాయ అధికారి నాగం కృష్ణ తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు పెద్ద శంకరంపేటతో పాటు శివాయిపల్లి, రామోజిపల్లి రైతు వేదికల్లో విత్తనాల మేళ కొనసాగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. అలాగే నానో యూరియా, నానో డిఏపి కూడా రైతు వేదికల్లో అందుబాటులో ఉంచి



నట్లు తెలిపారు. ప్రభుత్వం సూచించిన సన్నరకాల విత్తనాలను ఎంపిక చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గించి నానో ఎరువుల వినియోగంపై రైతులు దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఏఇఒలు వినీత్ కుమార్, అఖిల్, సింప్లిన్, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ సేవాలాల్ మహారాజ్. ఆలయ నిర్మాణానికి సహకరించాలి

గిరి పుత్రుల మొర

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట పాప్యా తండాలో నూతనంగా నిర్మిస్తున్న జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి సహకరించాలని గిరిజనులు కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ, సంవత్సర కాలంగా తమ శక్తి మేరకు ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు, దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ఆలయ నిర్మాణం పూర్తవుతుందని అన్నారు. తమపై దయచూపి ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నికపై పునఃపరిశీలన చేయాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపిక విషయంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు పునఃపరిశీలన చేయాలని రాష్ట్ర మాదిగ దండోరా ఉపాధ్యక్షులు అల్లారం రత్నయ్య కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి భర్తీ సందర్భంగా సామాజిక న్యాయం, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తల సేవలు, బడుగు బలహీన వర్గాలకు తగిన ప్రాధాన్యత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సామాజిక న్యాయ స్ఫూర్తిని మరింత బలోపేతం చేయవచ్చని అభిప్రాయపడ్డారు. అనేక సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కార్యకర్తలకు గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలని, మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకంపై అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావును అల్లారం రత్నయ్య విజ్ఞప్తి చేశారు. సామాజిక సమతుల్యతకు పెద్దపీట వేస్తూ అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటే పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.

## దప్పిక తీర్చడానికి వాటర్ ప్యూరిఫై ప్లాంట్ ఏర్పాటు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో మంగళవారం రోటరీ క్లబ్ సహకారంతో వాటర్ ప్యూరిఫై ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు రోటరీ క్లబ్ సాకారంతో పాఠశాలలో వాటర్ ప్యూరిఫై ప్లాంటును ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మధుమతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి సంగీత, వార్డు సభ్యులు సత్యనారాయణ,పాల్గొన్నారు.

## విత్తన శుద్ధిపై మేళాలో రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో రైతు వేదికలో విత్తన మేళ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వరిలోని 7 రకాల సన్న వడ్ల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా ఎల్ నినోఎఫెక్ట్ ఉండబోతున్నట్లు సమాచారం ఉంది గనుక రైతులు తక్కువ నీటి వసతి తో పండే పంటల వైపు మొగ్గుచైపవలసిందిగా వర్షాధార పంటలు అయినటువంటి కందులు, మినుములు, పెసలు, ఆముదాలు పంటలను అధిక మొత్తంలో సాగు చేయవలసిందిగా సూచించడం జరిగింది. అదేవిధంగా సాంప్రదాయ యూరియా కు బదులుగా నానో యూరియా మరియు నానో డిఏపిలను ఉపయోగించు కోవాలని చెప్పడం జరిగింది. అలాగే కూరగాయల పంటలను తమకు వీలనంత విస్తీర్ణంలో సాగు చేయవలసిందిగా కోరడమయినది. ఈ కార్యక్రమంలో నిజాంపేట గ్రామ సర్పంచ్ చెలిమిటి నరేందర్, ఉప సర్పంచ్ బాబు, మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, వివిధ గ్రామల రైతులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు ఎక్కడ జరిగినా
# కఠిన చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ ప్రజల వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడులు ఎక్కడ జరిగిన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం అల్లాదుర్గం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రఘుపతి ఆధ్వర్యంలో తాసిల్దార్ మల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజాన్ని నిర్భయంగా రాసిన మెదక్ జిల్లా నార్సింగ్ మండల మన తెలంగాణ విలేకరి రాఘవేందర్ పై దాడిని టియుడబ్ల్యూజే యూనియన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ స్థలంలో అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్నారని వార్త ప్రచురించిన రిపోర్టర్ రాఘవేందర్ పై దాడి చేయడం హేయమైన చర్య అని వెంటనే నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు వీరేందర్ (సాక్షి), రమేష్ (ఆంధ్రజ్యోతి,) వెంకట్ రామ్ (నమస్తే తెలంగా), కృష్ణ (మన తెలంగాణ), శేఖర్ (జనం సాక్షి), నరేష్ (దిశ), రాజు (ప్రజా జ్యోతి( తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టుపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

## కలెక్టర్, ఎస్పీకి వినతి పత్రాలు
# అందించిన మెదక్ జర్నలిస్టులు

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లా నార్సింగి మండలానికి చెందిన మన తెలంగాణ విలేకరి రాఘవేందర్‌పై జరిగిన దాడిని మెదక్ జిల్లా యూనియన్ నాయకులు, జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం బాధితుడు రాఘవేందర్, మన తెలంగాణ జిల్లా ప్రతినిధి నరసింహ చారి తో కలిసి మెదక్ జర్నలిస్టులు జిల్లా కలెక్టర్, ఎస్పీకి వేరు వేరుగా వినతి పత్రాలు సమర్పించి దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా టియూడబ్ల్యూజె ఐజెయు మెదక్ జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, టియూడబ్ల్యుజె (143) జిల్లా నేత సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి, పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తుందని అన్నారు. రాఘవేందర్ పై దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మీడియా ప్రతినిధులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, తిమ్మనగారి శ్రీధర్, నాగరాజు శర్మ, ఫారుక్ హుస్సేన్, బొందుగుల నాగరాజు, ముప్పనవీన్, గోపాల్ గౌడ్, కామాటి కృష్ణ, లక్ష్మి నారాయణ, పాపన్నపేట శ్రీనివాస్, రాజగౌడ్, సందీప్, గోవర్ధన్ రెడ్డి, ఖయ్యూమ్, నీలం, చల్ల రాహుల్, రాఘవులు, మల్లేష్, కార్తీక్ శ్రీహరి, సంగమేష్, రహమాత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

## ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** విద్యతోనే సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు అన్నారు. మండల పరిధిలోని పీఎం జెడ్పిహెచ్ఎస్ ముస్లాపూర్ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంగళవారం సన్మానించారు. ఇదే పాఠశాలలో విద్య అభ్యసించి మల్కాజిగిరి కమిషనరేట్ ట్రాఫిక్ కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ త్రిముల్‌ఘేర్రీ డివిజన్ సహాయ పోలీసు కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు. తాను చదువుకున్న ఉన్నత పాఠశాలను సందర్శించి, గత విద్యా సంవత్సరంలో జిల్లా మరియు రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విజయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని పూజాశ్రీ, టి. మౌనిక, కిముల్ పీయూష్, సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచిన రాకేష్‌తో పాటు ప్రాజెక్ట్ టాలెంట్ టెస్ట్‌లో విశేష ప్రతిభ కనబరిచిన పూజ్యశ్రీ, నందిని, వికాస్‌లను ప్రత్యేకంగా సత్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధికి విద్యనే బలమైన పునాది అని మంచి విలువలతో కూడిన విద్య ఆర్థిక స్థితిగతులను మారుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అలాగే యువతలో పెరుగుతున్న మొబైల్ ఫోన్ వ్యసనం మరియు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి విద్యార్థి బాధ్యత అని పేర్కొంటూ, మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని సూచించారు. రోడ్లు దాటేటప్పుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే నిర్భయంగా ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేష్ గారి నాయకత్వాన్ని ప్రశంసించారు. ముఖ్యంగా డిజిటల్ తరగతి గదులు వంటి ఆధునిక వసతులు విద్యార్థుల అభ్యాసానికి ఎంతో దోహదపడుతున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్, దయానంద్, సంతోష్, గురు శరణం, యాదయ్య తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులకు శ్రీకారం..

**ప్రజాపక్షం/ రామాయంపేట :** గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా, ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మండలంలోని ప్రగతి ధర్మారం గ్రామ పంచాయతి పరిదిలో నూతన డ్రైనేజి నిర్మాణ పనులకు సర్పంచు బండారి శ్రీనివాస్‌గౌడ్ శ్రీకారం చుట్టారు. మంగళవారం గ్రామ పంచాయతి నిదులతో సుమారు 8లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజి పనులకు ఉపసర్పంచు, వార్డు సభ్యులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంబించారు. ఈసందర్బంగా సర్పంచు మాట్లాడుతూ గ్రామంలో మురికినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశ్యంతో ఈడ్రైనేజి పనులు చేపట్టినట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సర్పంచు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పంచాయతి నిదులను సక్రమంగా వినియోగిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ పాలకవర్గం ఉద్దేశ్యం అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచు లలిత రమేష్, వార్డు సభ్యులు మహేందర్‌గౌడ్, కట్ట నాగరాజు, కట్ట మహేష్, పంచాయతి కార్యదర్శి పద్మతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా బాబునాయక్



**ప్రజాపక్షం/ రామాయంపేట :** రామాయంపేట మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులుగా కాట్రియాల ఉపసర్పంచు బాబు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండలంలోని ఉపసర్పంచులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈసందర్బంగా అద్యక్షులుగా బాబునాయక్, ఉపాధ్యక్షులుగా లక్ష్మాపూర్ ఉప సర్పంచు విజయబాస్కర్‌రెడ్డి, ప్రదాన కార్యదర్శిగా దామరచెరువు ఉపసర్పంచు పిట్ల నరేష్‌లు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ ఉపసర్పంచుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతామని అలాగే గ్రామాభివృద్ధికి సహకరిస్తామని ప్రకటించారు.

# డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**ప్రజాపక్షం/హత్నూర :** డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో మంగళవారం దౌల్తాబాద్ లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. హైదరాబాదు సంస్థానం విమోచనంలో డాక్టర్ ప్రసాద్ ముఖర్జీ పాత్ర కీలకమని గుర్తు చేశారు. భారతదేశ హోమ్ మంత్రిగా సర్దార్ పటేల్ చేపట్టిన స్వదేశీ సంస్థానాల విలీన ప్రయత్నాలకు ముఖర్జీ పూర్తి మద్దతు తెలిపారన్నారు. ఆ సందర్భంగా జరిగిన నాటి మంత్రి వర్గ సమావేశంలో హైదరాబాద్ సమస్యలను తక్షణం పరిష్కరించాలని విలీన బాద్యతను పటేల్ కు అప్పజెప్పాలని ముఖర్జీ సూచించినట్లు వారు తెలిపారు. నాడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చోరవ తీసుకోకుండా ఉంటే సమస్య పరిష్కార భాద్యత పటేల్ కు దూరంగా ఉండేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజిపి సీనియర్ నాయకులు తోట రాజు మండల ప్రదాన కార్యదర్శి గౌడిచర్ల శ్రీశైలం, రెడ్డి ఖానాపూర్ ,ఉపసర్పంచ్ మహేష్ మంగాపూర్, ఉప సర్పంచ్ కుమార్, నాయకులు ఇంద్ర శేఖర్‌రెడ్డి, రాజేష్ ,శేఖర్ ,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల భూ పోరాటాన్ని విజయవంతం చేయాలి

## ఉద్యమకారుల భూమి పోరాటం పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మెదక్ :** ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, వారి హక్కులను సాధించడమే తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రధాన ఉద్దేశ్యమని మెదక్ జిల్లా ఉద్యమకారుల ఇన్‌చార్జ్ వేముల భవాని అన్నారు. మెదక్ పట్టణంలోని టిఎన్‌జిఒ భవనంలో మంగళవారం తెలంగాణ రక్షణ సేన (టిఆర్‌ఎస్) పార్టీ ఆధ్వర్యంలో జూలై 2న హైదరాబాద్‌లోని ఉప్పల్ భగత్‌లో నిర్వహించనున్న ''ఉద్యమకారుల భూమి పోరాటం'' కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర స్థాయి నాయకురాలు, మెదక్ జిల్లా ఉద్యమకారుల ఇన్‌చార్జి వేముల భవాని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల హక్కుల సాధన కోసం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకోళ్లడం, వారి హక్కులను సాధించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. జూలై 2న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ''ఉద్యమకారుల భూమి పోరాటం'' కార్యక్రమానికి ఉద్యమకారులు, పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని వేముల భవాని స్పష్టం చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు కవిత, అపర్ణ,జిల్లా టీఆర్ఎస్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు బట్టి అజయ్, రమేష్ గౌడ్, రమేష్ భాను, అశోక్, నవీన్, గొండ, నెల్లి రాజు, యోహన్, ఉద్యమకళకారులు సాయిలు, రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన
# శ్రీగురుపీఠం వార్షికోత్సవం



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం గూడురు గ్రామంలోని శ్రీగురుపీఠంలో మంగళవారం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీగురుపీఠం ఛైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి గణపతిపూజ, పుణ్యాహావచనం, హోమం, మంత్రపుష్పం వంటి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు శ్రీగరుపీఠం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పబ్బ రమేశ్‌గుప్తా, సర్పంచ్ బేగరి నర్సయ్య, మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్, ట్రస్టు సభ్యులు సూర్యంకుమార్‌గౌడ్, వేద పండితులు వామనశర్మ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుపై దాడి చేసిన వారిని
# అరెస్టు చేయాలి

**ప్రజాపక్షం/కొల్చారం :** నర్సింగి మండలానికి చెందిన మన తెలంగాణ విలేకరి రాఘవేందర్ పై జరిగిన దాడిని కొల్చారం మండల జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం మండల తహసీల్దార్ శ్రీనివాసాచారికి వినతిపత్రం సమర్పించి, దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులపై వార్త ప్రచురించిన నేపథ్యంలో ఈ దాడి జరిగినట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల పై దాడులు ప్రజాస్వామ్యానికి, పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు మీడియా ప్రతినిధులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, ఏసురత్నం, అనిల్, శ్రీధర్, యాదగిరి, వంశీ, భూపాల్, చందు తదదితరులు పాల్గొన్నారు.

# 20 పడకల అత్యాధునిక ఐసియు ఇంటెన్సివ్ క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభం

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ప్రజాపక్షం/సంగారెడ్డి:** అంతర్జాతీయ ప్రమాణాలతో సంగారెడ్డి పట్టణంలో వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చిన బాలాజీ హస్పిటల్ యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు. రాష్ట్రంలో ఆరోగ్య సేవల బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో మెరుగైన వైద్య సేవలు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన వైద్య విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ హస్పిటల్ యాజమాన్యం డాక్టర్ శ్రీదర్, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కొండాపూర్ రైతు వేదికలో
# వరి విత్తన మేళా

**ప్రజాపక్షం/కొండాపూర్ :** కొండాపూర్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో మంగళవారం వరి పంటపై విత్తన మేళా రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రైతులకు ఏడు వరి సన్న రకాలు బిపిటి 5204, ఆర్ఎస్ఆర్ 15048, హెచ్ఎంటి సోనా, శ్రీరామ్, కెఎన్ఎం 1638చ డబ్ల్యూ జిఎల్ 44, కెఎన్ఎం 7715 విత్తనాల ప్రత్యేకతలు సాగు విధానాలు అధిక దిగుబడులు సాదించే మేళకులపై అవగాహన కల్పించారు. అదే విదంగా నానో యూరియా ,నానో డిఏపి వినియోగం ద్వారా పంటలకు కలిగి ప్రయోజనాలు సమతుల్య పోషక నిర్వహణలో వాటి పాత్ర గురించి రైతులకు వివరించారు. కంది ,మొక్కజొన్న పంటలలో మెరుగైన యజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ సూచనల మేరకు ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే రైతులు కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గణేష్, ఎఇఒలు, మాజీ ఎంపిటిసి నర్సింహ రెడ్డి, సర్పంచ్ రాఘవేందర్ జాతీయ రైతు సంఘం మండల అద్యక్షుడు బుచ్చయ్య పాల్గొన్నారు.

## ఘనంగా వన మహోత్సవం



ప్రజాపక్షం/కొండాపూర్ : గొల్లపల్లిలో ఘనంగా వన మహోత్సవం నిర్వహించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో మంగళవార గ్రామ సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యావరణానికి మేలు చేసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మొక్కలు మన జీవితానికి ప్రాణాదారం చెట్లు స్వచ్ఛమైన గాలిని అందించడంతో పాటు కాలుష్య నియంత్రణకు చెట్లు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్కను నాటి దానిని చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించాలని అని అన్నారు. భవిష్యతు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రత గ్రామం పచ్చదనంతో కళకళాలాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు అరుణ, శ్యామల, డ్వాక్రా విఏఓ, ప్రభావతి ఫీల్డ్ అసిస్టెంట్ మాణిక్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీకాంత్ ఎల్లయ్య, గ్రామ యువకులు బంటు ,నర్సింలు అన్వర్ పాషా గ్రామస్థులు పాల్గొని మొక్కలు నాటారు.

## ఎల్‌పిజి వినియోగదారులు 30లోగా ఇ-కెవైసి పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెండింగ్‌లో ఉన్న ఎల్‌పిజి వినియోగదారులు బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణ (బిఎఎ)/ఇకెవైసి ప్రక్రియను జూన్ 30లోగా పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి గ్యాస్ ఏజెన్సీలను ఆదేశించారు.మంగళవారం జిల్లాలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల (ఒఎంసిఎస్) ప్రతినిధులు, ఎల్‌పిజి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి ఎల్‌పిజి ఇకెవైసి పురోగతిని సమీక్షించారు. ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, గ్రామ సభలు, ప్రజా ప్రకటనలు తదితర మార్గాల ద్వారా విస్తృత అవగాహన కల్పించి ఇకెవైసి ప్రక్రియను వేగవంతం చేయాలని గ్యాస్ ఏజెన్సీలకు ఆదేశించారు. దీపం, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పిఎంయువై), డిబిటిఎల్ (పిహెచ్ఎల్) మహాలక్ష్మి పథకం, ఇతర సబ్సిడీ పథకాల లబ్ధిదారులు ఆధార్ సీడింగ్, ఇకెవైసి, బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని తెలిపారు.ఇంకా బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణ (బిఎఎ) / ఇకెవైసి పూర్తి చేయని ఎల్‌పిజి వినియోగదారులు తమ సంబంధిత గ్యాస్ ఏజెన్సీలను సంప్రదించి జూన్ 30లోగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. తద్వారా ఎల్‌పిజి సేవలు, సబ్సిడీ ప్రయోజనాల కొనసాగింపులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవచ్చని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కే. శ్రీనాథ్, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్లు, పెఎల్‌పిజి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి బాధితులకు పూర్తి నష్టపరిహారం ఎప్పుడిస్తారు?

### పటాన్‌చెరు మండల ఇంచార్జీ మాజీ జడ్‌పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్




ప్రజాపక్షం /పటాన్‌చెరు : సిగాచి బాదితులకు పూర్తి నష్టపరిహారం ఎప్పుడిస్తారని పటాన్‌చెరు మండల ఇంచార్జీ మాజీ జడ్‌పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్ ప్రశ్నించారు. జూన్ 30 ఇస్నాపూర్ మున్సిపల్ పరిదిలోని బిపిల్ చౌరస్తాలో సంస్మరణ సభకు హాజరు కానున్న మాజీ మంత్రి హరీష్‌రావు సిగాచి బాదితులతో కలిసి సంస్మరణ సభకు కార్మికులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిదిలోని శ్రీకాంత్ గౌడ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పటాన్‌చెరు పరిధిలోని సిగాచి పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పొయిన వారి కుటుంబాలకు ,తీవ్రంగా గాయపడిన బాదితులకు ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో న్యాయం చేయలేదని ,పటాన్‌చెరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి పటాన్‌చెరు మండల ఇంచార్జి మాజీ జడ్‌పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్ ఆవేధన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటన స్థలానికి చేరుకొని అక్కడ అస్తవ్యస్థంగా ఉన్న అధికారులను గాడిలో పెట్టి బాదిత కుటుంబాలను పరామర్శించి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఏకైక నాయకుడు మాజీ మంత్రి వర్యులు హరీష్‌రావు అని తెలిపారు. బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు శాశ్వత నష్టపరిహారం ,కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ,గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వం పై నిరంతరం ఒత్తిడి తీసుకువచ్చారని పేర్కొన్నారు. అయితే ప్రమాదం జరిగి చాలా కాలం గడిచినా ఇప్పటికి పలువురు బాదిత కుటుంబాలకు పూర్తి స్థాయి నష్టపరిహారం అందలేదని ,గాయపడిన కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారాన్ని విడుదల చేసి బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని డిమాండు చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు చోవరతోనే బాదితుల సమస్యలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు వచ్చాయని బాదితులకు న్యాయం జరిగే వరకు భారత రాష్ట్ర సమితి పార్టీ వారి తరపున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సిగాచి బాదితుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి మానవత దృక్పథంతో వ్యవహరించి వెంటనే పూర్తి నష్ట పరిహారం అందించాలని మృతుల కుటుంబాలకు ప్రకటించిన హామీలను అమలు చేయాలని, గాయపడిన కార్మికులకు దీర్ఘకాలిక వైద్య సహాయం, ఉపాది భద్రత కల్పించాలని వారు డిమాండు చేశారు. మాజీ మంత్రి వర్యులు హరీష్‌రావు ఆదేశాల మేరకు సిగాచి బాదితుల కుటుంబాలతో కలిసి సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. సిగాచి ఘటనలో మరణించిన వారికి నివాళులు అర్పించి వారి సమస్యలను ప్రభుత్వానికి వివరించే వేదికగా ఈ సభ ఉంటుందని అన్నారు. బాదిత కుటుంబాలకు పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆదర్శ్ రెడ్డి ,గడీల శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మేన్ మోట శ్రీకాంత ,మున్సిపల్ కౌన్సిలర్లు బేగరీ గాయిత్రి, పాండు మచ్చ కిషోర్ రెడ్డి, ఎల్లకొండ రాహుల్ రెడ్డి, టూరిగారి నగేందర్ రెడ్డి బేగరి వెంకటేష్, ,వడ్డే గడ్డరాజు ,జనార్దన్ రెడ్డి, పెలిమెల వెంకట్ కొమిరి శెట్టి అరుణ్, గొంగొళ్ల నవీన్ రెడ్డి కోఆప్షన్ సభ్యులు విష్ణు వర్ధన్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# విలేకరిపై దాడి హేయమైన చర్య

ప్రజాపక్షం/శివ్వంపేట : విలేకరిపై దాడి హేయమైన చర్య అని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి అన్నారు. నార్సింగి మండల మనతెలంగాణ విలేకరి రాఘవేంద్రపై జరిగిన దాడిని ఖండిస్తూ శివ్వంపేట విలేకరులు తహశీల్దార్ కమలాద్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి మాట్లాడుతూ ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన పాత్రికేయుడిపై దాడి జరగడం దురదృష్టకరమని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తున్న పాత్రికేయులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడికి పాల్పడి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో బొడ్డురవి, బాసంపల్లి పోచాగౌడ్, పెద్దగొని నటరాజ్‌గౌడ్, బుర్ర మహేశ్‌గౌడ్, పోల్దాస్ వెంకటస్వామి, బాసంపల్లి కిషోర్, కొత్తకుమ్మరి ప్రకాశ్, పల్లె వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న ప్రభుత్వాలు

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

ప్రజాపక్షం/జమ్మికుంట : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 30 నెలలు పూర్తవుతున్నా నేటికీ హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటని వెంటనే ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తా వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేల అనేక డిక్లరేషన్లు ప్రకటించి వాటిని విస్మరించడం శోచనీయమని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి తర్వాత రూ.12 వేలు ఇస్తామని మభ్యపెట్టి రెండు దఫాలుగా రైతులకు రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారని అన్నారు. గత రబీ సీజన్ పెట్టుబడి సాయం రైతు భరోసా నిధులు నేటికీ పూర్తిస్థాయిలో రైతుల ఖాతాల్లో జమ కాకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఏప్రిల్ నెలలో ఎకరానికి రూ.6 వేలు వేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. మే మాసంలో పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రకటించి ఆచరణలో విఫలమయ్యారని కౌలు భరోసా, కూలి భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్ కోసం ఒకే దఫాలో పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సన్న వడ్ల బోనస్ డబ్బులు ఇంకెప్పుడు రైతుల ఖాతాల్లో వేస్తారని ప్రశ్నించిన ఆయన ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటికీ సరిపడా ఎరువులు అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. యూరియా యాప్ ను రద్దు చేసి రైతాంగానికి సరిపడా యూరియా నిల్వలు ఉంచాలని అన్నారు. రైతుల పొట్ట గొట్టే డిస్కింలను వెంటనే రద్దు చేయాలని కేంద్రలోని బిజేపి ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డా.స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని అన్నారు. లేనిపక్షంలో దశలవారిగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొప్పుల శంకర్, నాయకులు చేలుపూరి రాములు, గుండేటి వాసుదేవ్, పిల్లి రవి, వడ్లూరి కిశోర్, దండిగారి సతీష్, కన్నం సదానందం, రావుల ఓదెలు, దాసరి మొగిలి, సురేశ్, రాచపల్లి ఐలయ్య, కట్ట స్వామి, ఎల్లయ్య, సంతోష్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## హామీ ఇచ్చారు ... అమలు చేశారు

### ఎస్‌వి ఎస్‌బి అపార్ట్‌మెంట్ సొంత నిధులతో బోరు ప్రారంభం

### ఎమ్మెల్యే గూడం మహిపాల్‌రెడ్డి



ప్రజాపక్షం /రాంచంద్రాపురం : రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్‌వి ఎస్‌బి అవతార్ గేటెడ్ అపార్మెంట్ ఇటీవల పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్ తాగునీటి అవసరాల కోసం బోరు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా రెండు రోజుల్లోనే బోరు వేయించి మంగళవారం సాయంత్రం అపార్మెంట్ వాసుల సమక్షంలో బోరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీలు ఇవ్వడమే కాదు , ఆచరణలో చూపించడమే తమ విధానమని తెలిపారు. ప్రభుత్వ నిదులతో పాటు సొంత నిధులతో అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అడిగిన వెంటనే సొంత నిధులతో బోర్ వేయించిన ఎమ్మెల్యే జిఎంఆర్‌కు అపార్మెంట్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, సోసైటీ అద్యక్షులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్



ప్రజాపక్షం/సిద్దిపేట: సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామ పరిధిలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల,జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కిచెన్‌లో వంట చేస్తున్న ఆహార పదార్థాలను తనికీ చేశారు. అన్నం, బీట్‌రూట్, పప్పు. సాంబారుల నాణ్యత పరీక్షించారు. ప్రతి వంటకం రుచికరంగా ఉండాలని, ఏదో మొక్కుబడిగా వంటచేస్తే సహించేదిలేదని వంట సిబ్బందిని హెచ్చరించారు. వంటగడి పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

## రైతు వేదికలో విత్తనమేళా

ప్రజాపక్షం/కొండపాక: కొండపాక మండలం దుద్దెడ రైతు వేదికలో మంగళవారం విత్తనమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా నాణ్యమైన విత్తనాలు ఎంచుకోవాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలనే సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి శివ రామకృషఆర్థిక ఇబ్బందులతో మాజీ సర్పంచు ఆత్మహత్య.

## కళాశాలలో అడ్మిషన్లు పెరిగే విధంగా చూడాలి

### ఇంటర్ విద్య అధికారి రవీందర్ రెడ్డి

ప్రజాపక్షం/కొండపాక: కొండపాక లోని గుడాల సుశీల ఆగయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ను జిల్లా ఇంటర్ విద్య అధికారి రవీందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరుగతులు జరుగుతున్న తీరు, విద్యార్థుల, అధ్యాపకుల హాజరు, సమయపాలన, కళాశాలలో జరుగుతున్న మైనర్ రిపేర్ పనులను పరిశీలించారు. అనంతరం అధ్యాపకుల సమావేశం నిర్వహించి అడ్మిషన్స్ ని ఇంకా మెరుగు పార్చాలని, కాలేజీలో పూల మొక్కలు ఇతర చెట్లను నాటాలని, కాలేజీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు అతి త్వరలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్ తదితర ప్రభుత్వం అందించే వివరాలను తెలిపారు.